# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 17 మార్చి, 2026 | పేజీలు :08


## ఫుట్‌పాత్‌పైకి బైకులు వెళ్లే విధంగా ర్యాంపులు ఏర్పాటు

### సిపిఐ డిమాండ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** తిలక్ గార్డెన్ షాపింగ్ కాంప్లెక్సు ముందు ఫుట్‌పాత్‌పైకి బైకులు వెళ్లే విధంగా ర్యాంపులు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ నగర పాలక సంస్తను నిజామాబాద్ జిల్లా సిపిఐ డిమాండ్ చేసింది. సోమ వారం నిజామాబాద్ నగరంలో పార్కింగ్ స్థలాలను, తిలక్ గార్డెన్ కాంప్లెక్సు ముందు వాహనాల పార్కింగ్‌ను సిపిఐ బృందం సందర్శించింది. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ నగరంలోని మునిసిపల్ కాంప్లెక్సు షాపింగ్ ప్రదేశంలో ఫుట్‌పాత్‌పైకిబైకులు వెల్లే విధంగా ర్యాంపులు లేకపోవడం వల్ల షాపింగ్‌కు వచ్చిన వారి బైకులకు పోలీసులు చలాన్లు వేస్తున్నారని దీని ద్వారా నగర ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కావున వెంటనే ర్యాంపులు నిర్మించి బైకు పార్కింగ్ చేసేవిధంగా చర్యలు చేపట్టాలని నిజామాబాద్ నగర పాలక సంస్త అధికారులను కోరుతున్నామన్నారు. ఈ బృందంలో పి.సుధాకర్, వై.ఓమయ్య, ముత్యాలు, అనిల్, రాధా కుమార్, రమేష్, కుషాల్ ఉన్నారు.

# పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలి

### మోడీ యుద్ధంపై మౌనముని పాత్ర వీడి యుద్ధం పట్ల వైఖరిని ప్రకటించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్




**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** ఇరాన్ పై అమెరికా యుద్ధంతో ప్రపంచ మానవాళిపై ప్రభావం పడి ఇప్పటికే సిలిండర్ ధరలు పెరిగాయని, పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ డిమాండ్ చేశారు. ఇరాన్ ఇరాక్ పై అమెరికా చేస్తున్న దాడులను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజన్న సిరి సిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మంద సుదర్శన్ గుంటి వేణు మాట్లాడారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జరుగుతున్న యుద్ధం పై మౌనముని పాత్ర వీడి యుద్ధం పట్ల వైఖరిని ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. మోడీ ఈ యుద్ధం పై నోరు మెదపకపోవడం 140 కోట్ల జనాలకు శత్రువుగా మారుతున్నాడన్నారు. అమెరికా కనుసన్నాల్లో ఉన్న ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. చమురు స్థావరాలపై దాడులు చేస్తూ వనరులను కొల్లగొడుతున్నారన్నారు. అమెరికా సామ్రాజ్య వాదం చిన్న దేశాలను కబలించడమే ధ్యేయంగా పెట్టుకుందని , వనరులు ఉన్న దేశంపై దాడులు చేస్తూ అమెరికా ధమనకాండ కొనసాగిస్తుందని అన్నారు. అమెరికా పెత్తనాన్ని ప్రపంచ ప్రజలం దరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఇరాన్ పై జరుగుతున్న దాడి ప్రపంచ శాంతి పై జరుగు తున్న దాడిగా భావిస్తున్నామన్నారు. ఈ దాడులపై దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఖండించాలని కోరారు. సిలిండర్ల కొరతతో దేశంలో ఉన్న హోటల్లు అన్ని మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో సామాన్య మానవాళి పని లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించిన ప్రభుత్వం వెంటనే సిలిండర్లను అందుబాటు లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో కడారి రాములు, పంతం రవి, మీసం లక్ష్మ ణ్, అజ్జ వేణు, నల్ల చంద్రమౌళి, మంద అనిల్, వడ్డేపల్లి లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత




### సమస్యల పరిష్కరానికి చర్యలు

### మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**ప్రజాపక్షం/కరీంనగర్:** నగరపాలక సంస్థ ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కొలగాని శ్రీని వాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమ వారం కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణిలో మేయర్, కమీష నర్ ప్రజలను దరఖాస్తులను స్వీకరించారు. విభాగాల వారిగా మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ 12, ఇందిరమ్మ 1, సానిటేషన్ 2, రెవెన్యూ 6 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా అధికారులకు మేయర్, కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణీ లో వచ్చిన దరఖా స్తులను క్షేత్ర స్తాయిలో విచారించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడి ప్రజలకు పరిష్కారం చూపా లని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణీ లో సెక్షన్ల వారిగా అధికారులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని
# కట్టుదిట్టంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమ వారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వ హిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా,ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల విని యోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయిం చిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథ కాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని జగిత్యాల జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రాజ గౌడ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 57 మంది హాజరై తమ వినతులను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారన్నారు. అధికారులు ప్రజల వద్ద స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహా రావు తదితరులు ఉన్నారు.



## లేబర్ కోడ్స్‌ను తక్షణమే పూర్తి స్థాయిలో నిలిపివేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాల :** కేంద్ర ప్రభుత్వం రూపొందించి అమలులోకి తేనున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే పూర్తి స్థాయిలో నిలిపివేయాలని ఐఎఫ్‌టీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి చింత భూమేశ్వర్ డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రాష్ట్రంలో అమలు జరుపలేమంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి బిల్లు పంపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భూమేశ్వర్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు అందజేసి మాట్లాడారు. కార్మిక హక్కులకు తీవ్ర నష్టకరమైన నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. స్కీం వర్కర్లు అయిన అంగన్ వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని కోరారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లలో పనిచేసే లక్షలాది మంది కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. గంగాధర్, ఎస్ గంగాధర్, జిల్లా కమిటి సభ్యులు బాలయ్య, రహీం తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్తం ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి మెట్‌పల్లి పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్లు బయలుదేరారు.ఈ క్రమంలో పోలీసులు ముందస్తు చర్యగా వారిని అదుపులోకి తీసుకున్నారు.ధర్నాకు వెళ్లకుండా నిరోధించేందుకు ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసులు తెలిపారు.అరెస్టు చేసిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం, వేతనాల పెంపు తదితర డిమాండ్లతో హైదరాబాద్‌లో జరిగే ధర్నాకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. అరెస్టు అయిన వారిలో గంగాల లక్ష్మి, విజయ, సుజాత, సుమలత, మదస్తు లక్ష్మి, మంగా, అనురాధ, చైత్ర,విజయలక్ష్మి, రజినీ, రజిత, సఫియా, జి. విజయలక్ష్మి, అమృత, వనజ, శ్రీదేవి, నజిమ తదితరులు ఉన్నారు. మొత్తం దాదాపు 20 మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నట్లు తెలిసింది.

## ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/పెగడపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతకింది అనసూయ, నాయకులు మర్రిపల్లి సత్యం, గంగల కొమురెల్లి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ముఖ్యంగా రైతులకు రూ. 15,000 రైతు భరోసా, బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000కు పెంపు, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం,అంబేద్కర్ అభయహస్తం కింద దళితులకు రూ. 12,000 ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కే లాస్య శ్రీ కి అందజేశారు.ప్రభుత్వం స్పందించకుంటే ప్రజా క్షేత్రంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాకాల సతీష్, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు కడారి రాజిరెడ్డి, కూన కుమార్,మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం, కార్యదర్శి కడారి జనార్ధన్, బీజేవైఎం ప్రెసిడెంట్ జక్కుల హరీష్,ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ తడగొండ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు శేపూరి సురేష్, కూన సాగర్, పాలోజి శ్రీరామ్, బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, బీరయ్య,రాజేశం మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

**ప్రజాపక్షం/ఉట్నూర్:** ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఆదివాసీ ఆహార ఉత్పత్తుల పరిశీలనలో భాగంగా మండలంలోని ఎక్స్ రోడ్డులో ఉన్న'ఇప్ప పువ్వు లడ్డు తయారీ కేంద్రం'ను విద్యార్థులు సందర్శించినట్లు ప్రిన్సిపాల్ టి ప్రతాప్ సింగ్ తెలిపారు. అర్థశాస్త్ర అధ్యాపకులు తిరుపతి నేతృత్వంలో విద్యార్థులు తయారీ కేంద్రాన్ని వెళ్లి, ఇప్పపువ్వుతో లడ్డుల తయారీ విధానం, వాటి మార్కెటింగ్, ఆదివాసీ ప్రాంతాల్లో లభించే సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తుల ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ఉత్పత్తుల ద్వారా ఆర్థికాభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందో ఈ పర్యటన ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, దేవన్న, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఉట్నూర్:** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉట్నూర్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన ఆత్రం లోకేష్ తనకి పై చదువుల నిమిత్తం ల్యాప్‌టాప్ మంజూరు కల్పించామని, సిర్పూర్(యు) మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన గేడం గజానంద్ తనికి ఏక లవ్య పాఠశాలలో స్లీపర్ ఉద్యోగం కొరకు కోరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన ప్రజలు ఫించన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు.

## మూడు దేవాలయాల్లో చోరీ

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా: మెట్‌పల్లి మండలంలోని వెంపేట్ గ్రామంలో మూడు దేవాలయాల్లో చోరీ జరిగింది. గంగమ్మ ఆలయంలో సుమారు 4 గ్రాముల బంగారు ముక్కెర, రామాలయంలో 5 గ్రాముల పుస్తేల తాడు దొంగిలించారు. అలాగే శివాలయం హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. గ్రామ సర్పంచ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ఓబులాపూర్ గ్రామానికి చెందిన ఒడ్నాల పద్మ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక సర్పంచ్ తోట మాధురి రాజిరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. నిరుపేదల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి మరువలేదని ఆయనకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబీకులు స్థానిక నాయకులు ఉన్నారు.

## రోడ్ల గుంతలు పూడ్చిన 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**మెట్‌పల్లి పట్టణంలోని 15వ వార్డులో రోడ్లపై ఉన్న గుంతల వల్ల వాహనదారులు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష-రాకేష్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టారు. గుంతలు ఉన్న ప్రాంతాల్లో అలాగే మట్టి రోడ్లు సరిగా లేని చోట్ల మట్టితో మరమ్మతులు చేయించి రహదారులను సవరించారు. ఈ సందర్భంగా అరిగెల రాకేష్ మాట్లాడుతూ వార్డులో రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్‌లతో మాట్లాడి రోడ్లు బాగా లేని ప్రాంతాల్లో అలాగే సీసీ రోడ్డు సదుపాయం లేని చోట్ల కొత్త రోడ్లు వేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ వార్డు సమస్యలపై తాను సూచించిన వెంబటే పరిష్కారానికి ఎల్లవేళలా సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/గంగాధర:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంగాధర గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సిబ్బందికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సఫాయి కార్మికులు, వాటర్‌మెన్లను సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఇండియన్ ఆర్మీ జవాన్

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్ కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ దాదాపు రూ.12 లక్షల వరకు ఖర్చు చేశాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ప్రస్తుతం వైద్య ఖర్చులకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్ తన ఇంటికి వెళ్లి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని నేరెళ్ల శ్రీరామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## ఆగిన లారీని ఢీకొన్న మరో ఇసుక లారీ

**ప్రజాపక్షం/వీణవంక:** రోడ్డుపై ప్రయాణిస్తున్న ఇసుక లారీ డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మరో ఇసుక లారీ ఢీకొట్టిన ఘటన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. లారీలు ప్రమాదానికి గురి కావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా పోలీసులు చేరుకుని క్లియర్ చేశారు.

## శ్రీరామ నవమి వేడుకలకు శ్రీకారం



ప్రజాపక్షం/వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, ఆహ్వాన పత్రికను సోమవారం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఇఒ ఎల్. రమాదేవి భక్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, మరియు భక్తులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా దుస్తుల పంపిణీ



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సమకూర్చిన దుస్తుల కిట్లను ముస్లిం ముస్లింలకు సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, ఉపసర్పంచ్ భీంకర్ అఖిలేష్ సికిందర్, వహీద్, హుస్సేన్, అజీమ్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు అభినందనీయమని జగిత్యాల జిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని 19, 20 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుడు చింతల గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వసంత ప్రారంభించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు, , నాయకులు సుధీర్, ప్రతాప్, వంశీ, మానస ఉన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : చిన్ననాటి మిత్రుడు మానెకూర్ కిషన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా అతడి కుటుంబానికి చే యూత మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించారు. సోమవారం ఫౌండేషన్ సభ్యులు ఇరవైవేల రూపాయల నగదును మృతిని కుటుంబ సభ్యులకు అందించారు. అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, రవి, నాగరాజు, గోపి, శ్రీధర్, సాయిరెడ్డి, ఎండీ బాబా, లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందించిన వారిలో ఉన్నారు.

## రైతు భరోసా లేక అప్పులపై ఆధారపడుతున్నారు



ప్రజాపక్షం/మల్లాపూర్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ప్రభుత్వం మీద నమ్మకంతో ఓటు వేసిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశనే మిగిలిస్తుందని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ కు అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని వీటన్నింటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారని అన్నారు. అర్హులైన వారికి, వృద్ధాప్య, వితంతు, ఆసరా పెన్షన్లు, అందడం లేదని అర్హులై ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సులో చాలా మంది రైతులు సమస్యలపై దరఖాస్తు పెట్టుకున్నప్పటికి వాటిని పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుందని ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలు ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి అభ్యర్థులు నష్టపోకుండా చూడాలని అధికారులను కోరారు. వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,బీజేవైఎం మండలాధ్యక్షుడు నాగరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, నాయకులు జలపతి శ్రీనివాస్, రాజు, కాంతయ్య పాల్గొన్నారు.

# ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ
### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు – 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్ట్రార్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తహసీల్దార్‌కు వినతిపత్రం



ప్రజాపక్షం/కోరుట్ల : తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు,దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూసమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వృద్ధాప్య,వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు.అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించిన ప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ కోరుట్ల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్,ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ,గిన్నెల శ్రీకాంత్,పోతుగంటి శ్రీనివాస్, ఇట్యాల నవీన్ ,మచ్చ శేఖర్ ,తులసి కృష్ణ ,బెక్కం అశోక్ ,బీజేవైఎం అధ్యక్షులు కళల సాయిచంద,మర్రిపెల్లి నవీన్ నల్ల రాజాం ,బాల్క ప్రేమ్ సాగర్,ఆడెపు ప్రణయ్ తదితర బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలను ఎంపి అర్వింద్ అవమానిస్తున్నారు

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : అధికారానికి పునాదులు వేసిన జగిత్యాల బీజేపీ కార్యకర్తలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అవమాన పరుస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యకర్తలను నిర్మాణం చేసిన పార్టీ బీజేపీ అని అలాంటి కార్యకర్తలను జగిత్యాలలో విస్మరించడం, అణిచివేసే ప్రయత్నం చేయడం ఎంపీ అర్వింద్‌కు తగదన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి పార్టీ అధికారం పోగానే బీఆర్ఎస్‌లో చేరిన చరిత్ర అర్వింద్ కుటుంబానికే దక్కుతుందన్నారు. సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రామన్న, గోపన్న, జితేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్‌లు మాకు ఆదర్శమన్నారు. మెట్‌పెల్లి, రాయికల్ మున్సిపాలిటీల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో కౌన్సిలర్ స్థానాలు గెలిచినప్పటికి చైర్మన్ పీఠం దక్కకపోవడానికి అర్వింద్ కారణమని మండిపడ్డారు. సిద్ధాంతం గురించి మాట్లాడే నైతిక హక్కు అర్వింద్‌కు లేదని , డిక్టేటర్‌లా వ్యవహరించడం తగదన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం అర్వింద్ మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, సిరికొండ శ్రీనివాస్, కౌన్సిలర్ అరవ లక్ష్మి , నాయకులు శ్రీనివాస రావు, ఆన్‌కార్ సుధాకర్, లింగారెడ్డి, ఠాకూర్ కిషోర్ సింగ్, గోగికార్ మహేందర్, నాగరాజు, ప్రమోద్, సతీష్, బిట్టు తదితరులు ఉన్నారు.

## వేసవి కాలంలో భక్తులకు సదుపాయాలు

### ఆలయ ఇఒ రమాదేవి

ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవికాలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు సమాచారాన్ని సులభంగా అందించేందుకు వాట్సాప్ సేవలను ప్రారంభించారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన స్కానర్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా 8736936969 నంబర్‌కు "హాయ్" అని మెసేజ్ పంపితే ఆలయానికి సంబంధించిన పూర్తి వివరాలు అందే విధంగా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా వేసవి వేడి నుంచి భక్తులకు ఉపశమనం కలిగేలా ఆలయ ప్రాంగణంలో రెండు భారీ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఫ్యాన్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించారు. "రాజన్న జలప్రసాదం" పేరుతో రెండు త్రాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు నిలబడే క్యూ లైన్ల వద్ద త్రాగునీటి నల్లాలను ఏర్పాటు చేశారు. కూల్ బబుల్స్ ద్వారా సేవకులను నియమించి ఆలయంలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేలా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భీమేశ్వర సదన్‌లో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి భక్తులకు మరియు ఆలయ కార్యాలయాలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. ఈ ఏర్పాట్లతో భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకుంటున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# ఫీజు రీయింబర్‌మెంట్ బకాయిల విడుదలకు వినతి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధ్యాపక బృందం సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక పోవడం వల్ల బోధన మరియు బోధ నేతర సిబ్బంది అనేక అవస్థలు పడుతున్నామని, పీజీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేటు ఉపాధ్యాయులుగా



వివిధ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని, గత నాలుగు సంవత్సరాలుగా కళాశాల యాజమాన్యాలకు సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల మాకు సరైన సమయంలో జీతాలు రాక అనేక అవస్థలు పడుతున్నామని, సకాలంలో మా పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించని దుస్థితిలో ఉన్నామని, ఇది ఇలాగే కొనసాగితే బోధన ఉద్యోగులు అందరూ ఈ ఉద్యోగాల నుండి వెళ్లిపోవలసి వస్తుందని మా కుటుంబాలు రోడ్డున పడతాయని కావున ఈ ప్రజా ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని యాజమాన్యాలకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించి ఉద్యోగులందరినీ కాపాడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పీజీ అండ్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా దేవసాని ఆనంద్

ప్రజాపక్షం/బెల్లంపల్లి: మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన దేవసాని ఆనంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంఎల్ఏ గడ్డం వినోద్, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, సెక్రటరీ వినయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కోఆర్డినేటర్లతో కలిసి సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రజాపక్షం/మందమర్రి : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సింగరేణి సంస్థ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రి ఏరియా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 31 మంది అభ్యర్థులతో ప్రారంభమైన కాస్మోటాలజీ కోర్సును ఆయన ప్రారంభించారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, అదనపు మేనేజర్ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అశోక్ కుమార్, ట్రైనర్ ప్రీతి పాల్గొన్నారు.

## బషీర్ ఫారం వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలం పోచారం గ్రామ సమీపంలోని బషీర్ ఫారం వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్లం గ్రామానికి చెందిన గంగామణి, లక్ష్మణ్ దంపతులు ఇద్దరూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం పనుల నిమిత్తం తమ బైక్‌పై బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారి గుండా నిజామాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో బషీర్ ఫారం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని కారు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై నుంచి కింద పడటంతో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వెళ్లిపోవడంతో, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిల్లులు పెండింగ్ ఉండకుండా చూడాలి

ప్రజాపక్షం/రామగిరి :2025–26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని అకౌంటింగ్ పరంగా పెండింగ్ ఉన్న బిల్లు లను త్వరితగతిన పూర్తిచేయాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు లు అన్నారు.సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన సమీక్ష సమావేశానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.డిజిఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సీ.జే.సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను, పెండింగ్ లో ఉన్న బిల్లులు, చేయవలసిన పనులను వివిధ గనుల,విభాగాల అధిపతులకు,అధికారులకు,ఉద్యోగులకు వివరించారు.ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని అకౌంట్స్, రికవరీలు, మొదలగునవి సరిచూసుకొని పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని, వివిధ గనుల, విభాగాల నుండి పంపించవలసిన బిల్లులను, సమాచారాన్ని త్వరగా పంపించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బండి సత్య నారాయణ, సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు,రాజేంద్ర కుమార్,జనార్దన్ రెడ్డి, పాపయ్య తో పాటు ఇతర వివిధ గనుల,విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామపంచాయతి సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాస మహేష్, పాలకవర్గ సభ్యులు పంచాయితీ సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామ పంచాయతీకి పంచాయితీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు. **ఆన్‌లైన్ సెంటర్ ప్రారంభం** సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన యువకుడు పడాల తిరుపతి ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ బాస మహేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన వివిధ ఆన్‌లైన్ సేవలు గ్రామంలోనే అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే వెనక్కి తీసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి: సోమవారం రోజునభారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ,ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను 201920 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింప చేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసిందని నోటిఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒక నుండి అమల్లోకి తెస్తామని ప్రకటించిందని, ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైనవి వారి మౌలిక హక్కులు అనగానికి దోహదం చేసే లేబర్ కోడ్స్ ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు డిమాండ్ చేశారు.ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ ను అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు లేబర్ కోర్సును రూపొందించిన విషయం తెలిసిందేనని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే గత చట్టాల్లో ఉన్న అరకొర కార్మిక వర్గ ప్రయోజనాలు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకుండా పోతాయని కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినం సమ్మె చేసే హక్కు యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు యాజమాన్యంతో కానీ ప్రభుత్వంతో కానీ నెగోషియేషన్ జరిపే హక్కులకు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉందని కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారన్నారు.ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శిబి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్ ,ఐ రాజేశం, ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య,అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న,డి బుచ్చమ్మ,డి రాజేశం, ఎం కాంతయ్య, కే ఎల్లయ్య, పాల్గొన్నారు.




## ఆటో యూనియన్ నాయకుడి కూతురు వివాహానికి చేయూత

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం నియోజకవర్గం లో సోమవారం జరిగిన పలు వివాహాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకులు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహానికి హాజరై వివాహ ఖర్చులకు 20వేల రూపాయలు ఆర్థిక చేయూత నందజేశారు. ఈ కారాయ్రక్రమంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కదార్ల శ్రీధర్,మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్లపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, క్రిష్ణ, కొండా సురేష్, పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/ముత్తారం : 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ కార్పొరేషన్ వార్షిక ప్రణాళిక 2025–26 కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ పథకం ద్వారా అభ్యర్థులు వివిధ వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం భారీ సబ్సిడీతో కూడిన రుణాలను అందిస్తుందని అన్నారు.దరఖాస్తుదారులు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి.వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి (వ్యవసాయ అనుబంధ రంగాలకు 60 ఏళ్ల వరకు సడలింపు ఉంటుందన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 1.50 లక్షల లోపు ఉండాలన్నారు.దరఖాస్తుదారులకు ఆధార్ కార్డ్,కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం,రేషన్ కార్డ్, ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్ ఉండాలని ఈనెల 24 తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

ప్రజాపక్షం/వాంకిడి : గ్రామ ప్రజల సౌకర్యార్థం దశల వారీగా మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ చునార్కర్ సతీష్ (సోను) తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ఎస్‌సి కాలనీలో రూ.4 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో బురద రోడ్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రాధాన్యత క్రమంలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీపక్ ముండే, పంచాయతీ కార్యదర్శి శివ, వార్డు సభ్యులు జ్యోతి, బండే శంకర్, మొహర్బర్ అశోక్, ఉప్రే విజయ, దుర్గం శ్యామ్ రావ్, జాడే రోషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ

ప్రజాపక్షం/జన్నారం : రక్తదానం చేయడం ద్వారా తలసేమియా బాధితులకు ప్రాణదానం చేసిన వారవుతారని పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడేవారికి తరచుగా రక్తం అవసరమవుతుందని, వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో సుమారు 50 మంది దాతల నుండి రక్తాన్ని సేకరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉపసర్పంచ్ జలపతి, నాయకులు సులువ జనార్ధన్, ఫజల్ ఖాన్, పాల్గొన్నారు.

## కవితారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/నిజామాబాద్:ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నర్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపామని పీసీసీ డెలిగేట్స్ బాడీ శేఖర్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీశైలం తెలిపారు.

# మంట పుట్టిస్తున్న యుద్ధం..మళ్ళీ వెలగనున్న కిరోసిన్ దీపం..!

### యుద్ధ మేఘాల నీడలో సామాన్యుడి పోయ్యి..మళ్ళీ రానున్న కిరోసిన్ రోజులు..!



**ప్రజాపక్షం/నిర్మల్:**ప్రపంచం ఎంత ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా,అంతరాతీయ రాజకీయాలు,సరిహదులో రగులుతున్న యుద్ధ జ్వాలలు సామాన్యుడిని మళ్ళీ గతాన్ని వెతుక్కునేలా చేస్తున్నాయి.పశ్చిమ ఆసియాలో ఇరాన్,ఇజ్రాయెల్,అమెరికా మధ్య నెలకొన్న భీకర యుద్ధం ఇప్పుడు కేవలం వార్తా పత్రికలకే పరిమితం కాలేదు;అది నేరుగా సామాన్యుడి వంటగదిపై తన ప్రతాపాన్ని చూపుతోంది.హోర్ముజ్ జలసంధి వంటి కీలక రవాణా మార్గాల్లో ఏర్పాడిన ఉద్రిక్తతలు గ్యాస్,చమురు సరఫరాకు పెద్ద అడ్డంకిగా మారాయి.దీనివల్ల గ్యాస్ ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండగా,మార్కెట్లో ఎల్‌పీజీ కొరత ఏర్పడే ప్రమాదం ముంచుకొస్తోంది.ఈ సంక్షోభం నుంచి సామాన్యుడిని గట్టెక్కించేందుకు ప్రభుత్వం ఇప్పుడు అతకెక్కిన కిరోసిన్ డబ్బాలను మళ్ళీ బయటకు తీయాలని భావిస్తోంది.దాదాపు దశాబ్ద కాలం కిందట 'ఉజ్వల' వంటి పథకాలతో దేశమంతా గ్యాస్ మయమై,కిరోసిన్ వాడకం దాదాపుగా కనుమరగైంది.కానీ ఇప్పుడు పరిస్థితులు తలకిందులయ్యాయి.పెరిగిన ధరల భారాన్ని తట్టుకోలేని పేద,మధ్యతరగతి వర్గాల కోసం సబ్సిడీ కిరోసిన్ పంపిణీని మళ్ళీ ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే రాష్ట్రాలకు కిరోసిన్ కోటాను తిరిగి కేటాయించడం ప్రారంభమవగా,ముఖ్యంగా బిపిఎల్ కార్డులు ఉన్న కుటుంబాలకు దీనిని అందించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.అయితే,గతంలో ఉన్న కిరోసిన్ డీలర్ల వ్యవస్థ ఇప్పుడు లేకపోవడంతో,రేషన్ షాపుల ద్వారానే ఈ పంపిణీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై పౌరసరఫరాల శాఖ తీవ్రంగా కసరతు చేస్తోంది.ఈ మార్పు కేవలం ఇంధన మార్పిడి మాత్రమే కాదు,ఒక తరం వెనక్కి వెళ్లడం లాంటిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పొగలేని పొయ్యికి అలవాటు పడిన గృహిణులు,ఇప్పుడు మళ్ళీ కిరోసిన్ స్టవ్ల వాసనను,ఆ నల్లటి మసిని భరించాల్సి రావడం ఒక రకమైన మానసిక వేదనకు గురిచేస్తోంది.అభివృద్ధి అంటే ముందడుగు వేయడమని భావిస్తున్న తరుణంలో,యుద్ధం తెచ్చిన ఈ అనిశ్చితి సామాన్యుడి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తోంది.మసి పట్టిన స్టవ్లను శుభ్రం చేసుకుంటూ,రేషన్ షాపుల ముందు క్యూ కట్టే పాత రోజులు మళ్ళీ పునరావృతం కావడం సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది.పాలకుల నిర్ణయాలు కాగితాల మీద ఆశాజనకంగా ఉన్నా,క్షేత్రస్థాయిలో సామాన్యుడు ఎదుర్కోవాల్సిన కష్టాలు మాత్రం వర్ణనాతీతంగా మారనున్నాయి.ఏదేమైనా,యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చితిలో,కనీసం వంటైనా చేసుకోవడానికి ఈ 'నీలి మంట'ఒక ఆశాదీపంలా కనిపిస్తోంది.ప్రభుత్వం ఈ పంపిణీ ప్రక్రియపై త్వరలోనే స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయనుంది,తద్వారా సామాన్యుడి పొయ్యి మంట ఆరకుండా చేసేందుకు ప్రయాత్నాలు జరుగుతున్నాయి.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామానికి చెందిన జిల్లా ఉమెన్ రైట్స్ చైర్మన్ సరస్వతి ఇటీవలి మున్సిపల్ చైర్మన్ దత్తాత్రికి అభినందనలు తెలుపుతూ ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ దత్తాత్రికి రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ పట్టణాలు పల్లెలు అభివృద్ధి చెందాలని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని అక్రమంగా తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను ఎమ్మార్వో భోజన్న పట్టుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని తెలియజేస్తూ పట్టుబడ్డి ఇసుక ట్రాక్టర్లకు స్థానిక లోకేశ్వరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేశారు.

## అకాల వర్షంతో రైతుల అల్లకల్లోలం

**ప్రజాపక్షం / నందిపేట్ :**నందిపేట్ మండలంలో ఆదివారం రాత్రి అకాల వర్షంతో రైతులు అల్లకల్లోలం చెందారు. ముందుగా నాటిన వరి కోయడంతో రైతులు ఆందోళన చెందారు. ఎర్రజొన్న రైతులు రోడ్డుపై ఎండపోవడంతో పరేషాన్ పడ్డారు. ఇవి కాకుండా కూరగాయల రైతులు తిప్పలు పడ్డారు. ఆకు కూరలు వేసిన వారు ఆందోళనకు గురయ్యారు. రాత్రి మెరుపులు ఉరుములతో గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడ్డారు.

## హెచ్.పి.వి వ్యాక్సిన్ పట్ల అపోహలు వద్దు..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హ్యూమన్ పాపిల్లో వైరస్(హెచ్ పి.వి) వ్యాక్సినేషన్ పట్ల అపోహలు వద్దని నిర్మల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని జామ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.మారిన పరిస్థితుల్లో క్యాన్సర్ విపరీతంగా విస్తరించస్తున్నదని ఇందులో మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే గర్భాశయ ముఖ్యద్వారా క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.14 సంవత్సరాలు నిండిన బాలికలకు 15 సంవత్సరాల లోపు వరకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిందని త్వరలోనే అర్హులైన బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ ఇస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అర్హులైన బాలికల జాబితాను తయారు చేశామని త్వరలోనే షెడ్యూలు ఖరారు చేసి వారందరికీ తప్పకుండా వ్యాక్సిన్ అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పవన్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ సౌమ్య, వైద్యులు డాక్టర్ అబ్దుల్ జవాద్,మొయినిల్ అలీ, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్ గౌడ్,ఉష,పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత ఆరోగ్య సిబ్బంది.పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తా



**ప్రజాపక్షం/నిజామాబాద్:**ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ కవితారెడ్డి అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా నగరానికి చెందిన ప్రముఖ వైద్యురాలు కవితారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ సంస్థ కార్యాలయంలో డాక్టర్ కవితారెడ్డి చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదరులు, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అతిథులుగా హాజరు కాగా ఈ సందర్భంగా డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ తనను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా నియమించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు అందుకు కృషి చేసిన టీపీసీసీ బొమ్మ మహేష్‌కుమార్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యమందేలా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతానన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇన్స్టిట్యూట్‌ను మరింత అభివృద్ధి చేస్తానని డాక్టర్ కవితారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, సహకార యూనియన్ చైర్మన్ మోహన్‌రెడ్డి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రామర్తి గోపి, భక్తవత్సలం, కాకతీయ సంస్థల చైర్మన్ రజనీకాంత్, ఫుట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పాల్గుణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య తదితరులు డాక్టర్ కవితారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సహజ వ్యవసాయంతోనే నేల తల్లికి రక్షణ



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తప్పనిసరిగా సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని ఆత్మ చైర్మన్ తాళ్ళపల్లి శ్రీరామారావు సూచించారు. సోమవారం కాగజ్ నగర్ మండల కేంద్రంలోని ఆత్మ కమిటీ కార్యాలయంలో సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవామృతం, వేప నూనె, పశువుల ఎరువు వంటి సహజ పదార్థాల వినియోగం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించగలమని పేర్కొన్నారు. అనంతరం ఫార్మ్ మెకనైజేషన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. రైతులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకొని సాగు పనులను సులభతరం చేసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న మెళకువలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులకు సూచించారు.

## లోకేశ్వరంలో హిందూ సమ్మేళన కమిటీ సమావేశం..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని బైంసా ఆర్ఎస్ఎస్ రిటైర్డ్ టీచర్ ఉద్యోగులు సరికొండ దామోదర్ లింగన్న నాగేష్ టీచర్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో హిందూ సమ్మేళన కమిటీ కార్యక్రలు,బిజెపి నాయకులు మాట్లాడుతూ వచ్చే నెలలో 9వ తేదీన లోకేశ్వరంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రమేష్ హిందూ సమ్మేళన కమిటీ ఆధ్యక్షుడు సంటెన్న ఉపాధ్యక్షుడు మెండే శ్రీధర్ రాజు సరస్వతి భతర్ గౌడ్,నారాయణ గంగప్రసాద్,సాయి ఆయా గ్రామాల కార్యకర్తలు,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయానికి టీకాలు వేయించాలి

**ప్రజాపక్షం / జైపూర్:**పిల్లలకు సరైన సమయంలో టీకాలు వేయించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ తెలిపారు. సోమవారం కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని సర్పంచ్ వినోద కిష్టయ్య, వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తో కలిసి ప్రారంభించారు. జాతీయ టీకాల దినోత్సవం సందర్భంగా తల్లులకు వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ 14 ఏళ్లు నిండిన బాలికలు హెచ్‌పివి టీకా వేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు. బిపి, షుగర్ వంటి అసంక్రమణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిత్యం యోగా, వ్యాయామం అలవర్చుకోవాలని హితవు పలికారు. గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆర్థో, దంత, కంటి వైద్యా నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది ఆర్ఎస్ పద్మ, శ్రీనివాస్, రాంబాబు, రాజమణి, ఉపకేంద్రం సిబ్బంది, ఆయుష్ విభాగం, గ్రామ పంచాయతీ సిబ్బంది, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:**అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛలో హైదరాబాద్ ఇందిరా పార్కు కార్యక్రమానికి వెళ్లకూడదని సోమవారం మండల యూనియన్ అధ్యక్షురాలు మంజులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అ ంగన్‌వాడీ ల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు కనీస వేతనం రూ.18 వేలు పెంచాలని, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ఐసీడీఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలని ఎన్ఈపీ 2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలి ఫ్రీ, ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి. ప్రతినెల 1న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం / వాంకిడి:**గ్రామ ప్రజల సౌకర్యార్థం దశల వారీగా మౌలిక వసతులు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ చూనార్కర్ సతీష్ (సోను) తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ ఎస్‌సి కాలనీలో రూ.4 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో బురద రోడ్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రాధాన్యత క్రమంలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. భవిష్యత్తులో వాంకిడిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీపక్ ముండే, పంచాయతీ కార్యదర్శి శివ, వార్డు సభ్యులు జ్యోతి, బండే శంకర్, మొహర్కర్ అశోక్, ఉప్రే విజయ, దుర్గం శ్యామ్ రావ్, జాడే రోషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పన..

**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణం లోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సింగిల్ యూసేజి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ శాస్త్రవేత్త బి.తిరుపతి ఆధ్వర్యం లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని,సింగిల్ యూసేజి ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు.ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను అయన విద్యార్థులకు వివరించారు.సి.పి.సి.బి రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయోడిగ్రేడబుల్ (జీవ విచ్చిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## వెంటనేమక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి : ఎంపీ

**ప్రజాపక్షం/నిజామాబాద్:**జిల్లాలో రైతులు పండించిన మక్క పంటకు సంబంధించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎంపీ అరవింద్ లేఖ రాశారు. జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మక్క పంట పండిందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటంలో ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర రూ.2400 ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలు లేకపోవటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు రూ.1700 నుంచి 1800 ల వరకు తక్కు ధరకుఅమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రతి రైతు సగటున రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మక్కను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. అన్ని ఏర్పాట్లు చేసి మక్క కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ అరవింద్ ధర్మపురి సూచించారు.

## రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి..

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో సోమవారం పలువురు రైతులకు,ఉచిత ఐదు రకాల కూరగాయలు విత్తనాలు గల కిట్ లను అందించారు.ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు.ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్‌ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు.ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాలయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు.రైతలందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు.ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడుతాయని వివరించారు.ఈ విత్నాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ,ఇతర అధికారులు,సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ అధికారి కలిసిన దివ్యాంగులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా సంక్షేమ రెగ్యులర్ అధికారిగా గాజుల వినూత్న ఇటీవల నియామకమయ్యారు.ఈ సందర్భంగా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం తరుపున సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు తెలుపుకున్నారు.ఈ నేపథ్యంలో మేడం సహానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీయిచ్చారు.ఇందులో సీనియర్ అసిస్టెంట్ రవికాంత్, జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ, సత్యనారాయణ, రాజన్న, ఇసాక్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## యాసంగి వరి గట్టేక్కేనా

**ప్రజాపక్షం / నందిపేట్ :**ఎంతో ఉత్సాహంతో ఎక్కువ విస్తీర్ణంలో నాటిన వరి పంట గట్టెక్కుతుందా అని రైతులలో అనుమానం మొదలయింది. వరి పంట ఇప్పుడిప్పుడే బయట పడుతుంది. దీనికి తోడు భూగర్భ జలాలు తగ్గడం కొన్ని బోరుబావులు ఎత్తిపోయినాయి. చాలా మంది రైతులు గుత్ప ఎత్తిపోతల నీటి మీద ఆధారపడి వాటిని దక్కించుకుంటున్నారు. అకాల వర్షం పడడంతో పంట నేలమీద పడిపోతుందేమో అని భయపడ్డారు. చాలా మంది రైతులు ఎలాగైనా గుత్ప నీటితో పంటను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే కాలువలు శుభ్రం చేసుకొని నీళ్లు తెచ్చుకుంటున్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎంఇఒ

**ప్రజాపక్షం/బాల్కొండ:**ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకందున్న శిక్షణ, ఫిజియోథెరపీ సేవలను పరిశీలించి పాఠశాలల ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందుతున్న విద్య, శిక్షణను ఎంఈఓ బట్టు రాజేశ్వర్, కిసాన్‌నగర్ గ్రామ సర్పంచ్ రామరాజుగౌడ్ సోమవారం పరిశీలించారు. పిజియోథెరపీ సౌకర్యం భవిత కేంద్రాల్లోని శారీరక దివ్యాంగులైన విద్యార్థులకు ప్రతి సోమ, గురువారం వారానికి రెండు రోజులు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ అఖిల, ఐఆర్‌పీ రాజనర్సయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అటకెక్కిన భూ సర్వే..


### అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని 130 మంది సర్వేయర్ల డిమాండ్..!

**ప్రజాపక్షం/నిర్మల్:**నిర్మల్ జిల్లాలో భూముల సర్వే ప్రక్రియ ప్రస్తుతం పూర్తిగా స్తంభించిపోయింది.రెవెన్యూ యంత్రాంగంలో సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉండటంతో అటు ప్రజలు,ఇటు రైతులు తమ భూముల హద్దుల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.గ్రామం కంఠం, అటవీ, సర్కారు, దేవాదాయ, సాగు భూముల హద్దులు నిర్ణయించడంలో నెలకొన్న జాప్యం కారణంగా జిల్లాలో వేలాది ఎకరాల భూమి వివాదాల్లో చిక్కుకుంది.ఈ విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా 'భూభారతి' పథకం కింద లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించింది ఇందులో భాగంగా జిల్లాలో ఎంపికైన సుమారు 130 మంది అభ్యర్థులకు ప్రభుత్వం అన్ని విధాలా శిక్షణ పూర్తి చేసింది.వీరికి లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ధృవీకరణ పత్రాలు కూడా అందజేసిన్నటికీ,విధుల్లోకి తీసుకోవడంలో ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనతపై అభ్యర్థులు మండిపడుతున్నారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ నియామకాలపై,ఉద్యోగ భద్రతపై ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని వారు బలంగా డిమాండ్ చేస్తున్నారు.జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు కేవలం ఒకరిద్దరు రెగ్యులర్ సర్వేయర్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు.వీరిపై పనిభారం మితిమీరిపోవడంతో సామాన్య ప్రజలు సమర్పించిన భూ సర్వే వినతులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి.ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో అటవీ ,రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు నిత్యం ఘర్షణలకు దారితీస్తున్నాయి.ప్రభుత్వ పట్టాలు చేతిలో ఉన్నా,అటవీ శాఖ అధికారులు ఆ భూములు తమవని రైతులను సాగు చేసుకోనివ్వడం లేదు.ఈ సమస్యల పరిష్కారానికి రెండు శాఖల సమన్వయంతో'జాయింట్ సర్వే' నిర్వహించడం ఒక్కటే మార్గం,కానీ సర్వేయర్లు లేకపోవడంతో ఆ ప్రక్రియ అడుగు ముందుకు పడటం లేదు.మరో వైపు,ఆధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్లు,డీజీపీఎస్ వంటి పరికరాలతో రీసర్వే చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినా,వాటిని నడిపించే శిక్షణ పొందిన సర్వేయర్లు విధుల్లో లేకపోవడం ప్రభుత్వ నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపుతోంది.శిక్షణ పొందిన 130 మంది అభ్యర్థులు తమ జీతభత్యాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ప్రభుత్వం తమను కేవలం'కమిషన్' పద్ధతిలో పనిచేయాలని ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని వారు ధ్వజమెత్తుతున్నారు.నేటి అధిక ధరల కాలంలో కుటుంబాలను పోషించాలంటే కమిషన్లు ఏమాత్రం సరిపోవని తమకు నెలకు నిర్దిష్టమైన గౌరవప్రదమైన వేతనాన్ని() ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఏళ్ల తరబడి పడిగాపులు కాసి శిక్షణ పొందిన తమకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని గుర్తు చేస్తున్నారు.ప్రతివారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో 80 శాతం దరఖాస్తులు భూ సమస్యలపైనే వస్తున్నాయని,ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే తక్షణమే లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా నియమించాలని అభ్యర్థులు,జిల్లా రైతాంగం ముక్తకంఠంతో కోరుతున్నారు.



## స్పెషల్ ఆఫీసర్లు విరివిగా క్షేత్రస్థాయి సందర్శనలు జరపాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:**మండల ప్రత్యేకాధికారులందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయి సందర్శనలు జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారంప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. వచ్చే రెండు, మూడు వారాలు ఎంతో కీలకమైనవి, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించే సమయంలో వారి ఆరోగ్యం, సామాజిక సమస్యలు, మానసికపరమైన ఒత్తిడి తదితర అంశాలను తెలుసుకునేందుకు వీలుగా రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా విద్యార్థినుల నుండి వివరాలు సేకరించాలని ఆదేశించారు. బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని విద్యార్థులకు ఇంకనూనా ఏమైనా సహాయ సహకారాలు, మద్దతు అవసరముందా అన్నది గుర్తించాలన్నారు. ఏప్రిల్ 1 నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ ఆఫీస్‌లుగా మారాల్సిందేనని కలెక్టర్ స్పష్టంచేశారు. 2న జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలు విధిగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఉదయం 8 గంటలకు సభలు ప్రారంభమయ్యేలా చూడాలని, షామియానా తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇదిలా ఉండగా స్పెషల్ రివిజన్ ఇంటెన్సివ్ పూర్వ ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చే సోమవారం నాటికి మ్యాపింగ్ 70 శాతం పూర్తి కావలన్నారు.



### వలస కార్మికులకు హక్కులు, ప్రయోజనాలు వర్తింపజేయాలి : కలెక్టర్

వలస కార్మికులకు హక్కులు, ప్రయోజనాలు వర్తించేలా సంబంధిత శాఖల అదికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వసల కార్మికుల సంక్షేమంపై జిల్లాస్థాయి సమావేశం జరిగింది.

## ఆర్‌జిఎన్ మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**ఆర్‌జిఎన్ మానవ హక్కులు, అవినీతి నిరోధక అసోసియేషన్ నేషనల్ చైర్మన్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో నూతన కార్యాలయంను ఎస్సై అనిల్‌రెడ్డి ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్షులు సామ కిషన్ తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ వెల్ఫేర్ సెక్రటరీ ఆకుల చందు, ఇన్‌చార్జి గొల్లపల్లి మహిపాల్, నగేష్, కార్తీక్, గంగారాం, దుర్గాప్రసాద్, శేఖర్, సురేష్, రాజారాం, సుదర్శన్, మంగమ్మ, తసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి:డాక్టర్ తిరుపతి



**ప్రజాపక్షం / కౌటాల:**విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన మంచి లక్షణాలను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని మోటివేటర్ డాక్టర్ సాయిరే తిరుపతి పటేల్ సూచించారు. సోమవారం కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని కోరారు. లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పలు ఉదాహరణలతో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో లక్ష్య సాధన దిశగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామచందర్, ఉపాధ్యాయులు కలిసి డాక్టర్ తిరుపతి పటేల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరితగతిన బోరింగ్ మరమ్మతు

**ప్రజాపక్షం / పెంచికలపేట్:**కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ భక్తు రాంచందర్ తెలిపారు. సోమవారం పాఠశాలలోని చేతి పంపు (బోరింగ్) మరమ్మత్తుకు గురైన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి పనులను పర్యవేక్షించారు. సిబ్బందితో కలిసి బోరింగ్‌ను పునరుద్ధరించి నీటి సమస్యను పరిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించడం పట్ల పాఠశాల సిబ్బంది, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లాలోని షెడ్యూల్ కులాల(ఎస్పి)నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించింది.2025 26 ఆర్థిక సంవత్సరానికి గానూ సుమారు 199.84 లక్షల రూపాయల సబ్సిడీతో 210 స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పేందుకు భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వం ఆమోదించింది.ఈ పథకం కింద అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా యూనిట్ విలువను బట్టి ప్రభుత్వం భారీగా రాయితీలను అందిసోంది.లక్ష రూపాయల లోపు యూనిటకు 90శాతం,మూడు లక్షల రూపాయల వరకు 70 శాతం,గరిష్టంగా ఐదు లక్షల రూపాయల వరకు ఉండే యూనిట్లకు 60 శాతం సబ్సిడీ లభిస్తుంది.మిగిలిన మొత్తాన్ని లబ్దిదారులు బ్యాంకు రుణాల ద్వారా పొందే వెసులుబాటు



ఉంది.ముఖ్యంగా రవాణా రంగానికి ఈ పథకంలో పెద్దపీట వేశారు.మొత్తం 100 యూనిట్లను ఎలక్ట్రిక్ ద్విచక్ర,త్రిచక్ర వాహనాల కోసం కేటాయించారు.ఇందులో జొమాట్లో,స్విగ్గీ,ఉబ్బర్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు.అలాగే వ్యవసాయ రంగంలో సోలార్ పంప్ సెట్ల కోసం పది యూనిట్లను,యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు మరో 50 శిక్షణ యూనిట్లను కేటాయించారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు విభాగాల వారీగా ఆదాయం ఒకటిన్నర లక్షల లోపు,పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయల లోపు ఉన్న వారు దరఖాస్తుకు అర్హులు,అయితే గత ఐదేళ్లలో ఎటువంటి ప్రభుత్వ ఉపాధి పథకం పొందని వారు,దళిత బంధు లబ్ధిదారులు కాని వారు మాత్రమే దీనికి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు https://tgobmms .cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా మార్చి 17 నుండి మార్చి 24 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అనంతరం ఆ హార్డ్ కాపీని అవసరమైన ధృవపత్రాలతో (ఆధార్,రేషన్‌కార్డ్,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి) సంబంధిత కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ సూచించారు.

## అంగన్వాడీల అరెస్టు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్లిన టీచర్లను అరెస్టు చేయడం పట్ల దిలావర్పూర్ మండల అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కళావతి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు హైదరాబాద్‌లో అసెంబ్లీ మొదటి కార్యక్రమం సందర్భంగా తమ గోడును ప్రభుత్వానికి వినిపించుకోవడానికి వెళ్లిన అంగన్వాడీలను పోలీసులు అడ్డుకుని,బలవంతంగా అరెస్టు చేసి ఉస్మానియా కమిషనరేట్‌కు తరలించారని ఆమె పేర్కొన్నారు.హామీల అమలులో నిర్లక్ష్యం ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కళావతి విమర్శించారు.తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే,కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పోలీసులతో అణచివేయడం సరి కాదన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించిఅంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని,లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు అంగన్వాడీ టీచర్లు,సహాయకులు పాల్గొని అరెస్టులను ఖండించారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**ప్రజాపక్షం / పెంచికలపేట్:**మండలంలోని రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని గ్రామ సర్పంచ్ దుర్గం పోషన్న సూచించారు. సోమవారం గుంట్లపేటలో పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నెల రోజుల పాటు కొనసాగే ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశువుల ఆరోగ్య పరిరక్షణకు టీకాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బండి వెంకటాచలం, పశు వైద్య సిబ్బంది శివకుమార్, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో కొత్తగా విద్యుత్ మీటర్ బిగించి, సరఫరాను ప్రారంభించారు. బోధన్ డివిజన్ పరిధిలో విద్యుత్ సౌకర్యం లేని 129అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి వాటన్నింటికీ ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. దీని ద్వారా వేసవిలోనూ ఉక్కపోత సమయంలోనూ చిన్నారులకు గాలి, వెలుతురు లబించి ఉపశమనం కలుగుంది. కేవలం ప్రభుత్వ భవనాల్లో ఉన్న కేంద్రాలకే కాకుండా, కిరాయి భవనాల్లో ఉన్న కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఉచిత విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు



మాట్లాడుతూ.. చిన్ని పిల్లల ఆరోగ్యం, సౌకర్యార్థం విద్యుత్ కనెక్షన్లు లేని ప్రతి కేంద్రాన్ని త్వరలోనే విద్యుదీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నిజామాబాద్ ఏడీఈ(కన్స్ట్రక్షన్) తోట రాజశేఖర్ పర్యవేక్షణలో ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడీఈ(ఆపరేషన్) పిల్లమర్రి ప్రభాకర్, ఎఈ(కన్స్ట్రక్షన్) ఆర్ సుమిత, ఎఈ(ఆపరేషన్), కిషోర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిల్‌పేట - రసూల్‌పల్లి రహదారిని వెంటనే నిర్మించాలి

**ప్రజాపక్షం/మందమర్రి:** ఆదిల్‌పేట నుండి రసూల్‌పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిని వెంటనే నూతనంగా నిర్మించాలని బిజెపి మండల ఇన్చార్జ్ దేవరనేని సంజీవరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి అధికారికి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో రోడ్డు పనుల కోసం జెసిబితో తవ్వకాలు చేపట్టి వదిలేయడంతో కంకర తేలి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఎన్నికల ముందు పనులు ప్రారంభించి మళ్ళీ నిలిపివేయడం వల్ల రాత్రి వేళల్లో, వర్షం కురిసినప్పుడు గుంతలు కనిపియక ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఆదిల్‌పేట, పొన్నారం, గుడిపల్లి, కాన్కూర్, ముదిగుంట, మిట్టపల్లి, రసూల్‌పల్లి తదితర ఏడు గ్రామాలకు ఇది ప్రధాన రహదారి అని, ఇలాంటి రోడ్డు పై కంకర రాళ్ల వల్ల ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి గాయాలపాలవుతున్నారని ఆరోపించారు. రహదారిపై ఉన్న కల్వర్టులు కూడా శిథిలావస్థకు చేరి వర్షాల సమయంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన నూతన రహదారి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షులు గిర్నాటి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి వంజరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కర్రె రాజయ్య, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, సుధాకర్, మల్లేష్, శ్యామ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, దశరథం గౌడ్ పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఉపాధ్యాయుల ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం / పెంచికలపేట్:**తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను ఆదుకోవడానికి పెంచికలపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముందుకు వచ్చారు. మండల కేంద్రానికి చెందిన కోడూరి వెంకన్న క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందగా, అనాథలైన ఆయన పిల్లలను సోమవారం ఉపాధ్యాయ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా పిల్లల తక్షణ అవసరాల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పిల్లలకు ధైర్యం చెప్పి, భవిష్యత్తులో చదువులో రాణించాలని ప్రోత్సహించారు. మానవత్వంతో స్పందించి చిన్నారులకు అండగా నిలిచిన ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఉపాధ్యాయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్ కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు.అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు.ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్



గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 4 రోజుల జైలుశిక్ష

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:**మండల కేంద్రంలోని మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన ఒకరికి ఆర్మూర్ న్యాయస్థానం నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట్‌కు చెందిన ఎట్టం మల్లేష్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కమ్మర్‌పల్లి పోలీసుల తనిఖీల్లో మల్లేష్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి న్యాయమూర్తి ఆర్మూర్ ఎదుట హాజరుపర్చగా నిందితునిపై మోపబడిన అభియోగాలు రుజువు కావటంతో గౌరవ న్యాయమూర్తి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. అనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై జి.అనిల్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటంతో మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై అనిల్‌రెడ్డి హెచ్చరించారు.

## మంథని డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చంద్రమౌళి

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని డివిజన్ బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామ సర్పంచ్ అత్తె చంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాజగృహలో నిర్వహించిన మంథని డివిజన్ బిఆర్ఎస్ సర్పంచుల సమావేశంలో చంద్రమౌళిని అధ్యక్షునిగా విలోచవరం సర్పంచ్ కొండ ప్రేమలతను ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరికి మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు శాలువా కప్పి అభినందించారు.

## గాయత్రీ విద్యార్థులకు బంగారు పతకాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎన్. సాధ్వి జెస్వి, జె. సాత్విక్,శ్రీయన్ మరియు సన్యా జనత్ నాలుగు బంగారు పతకాలు సాధించారని కళాశాల చైర్మన్ అల్లంగి శ్రీనివాస్ తెలిపారు.ఎన్.సాన్వి జెస్వి, పి. సహస్ర, పి. సాయి వర్షిత్ మూడు రజిత పతకాలు , ఎం. సుప్రత్, ఏ. రీతిక్,జి. ప్రతిక్షి, జె. సహస్ర,బి.ఆరాధ్య,శ్రీ ఆధ్య ఆరు కాంస్య పతకాలు సాధించారని, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ రాష్ట్ర కరాటే వైస్ ప్రెసిడెంట్ (ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ) నిర్వాహకులు కె. వసంత్ కుమార్ చేతులమీదిగా మెడల్స్ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ విషయం పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్



విద్యార్థుల్లోని ప్రతిభ ను,కరాటే లో వాళ్లకు ఉన్న నైపుణ్యాన్ని, క్రమశిక్షణని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్, కరాటే కోచ్ ప్రవీణ్,పీఈటీలు అజయ్ కుమార్,మంజుల పాల్గొన్నారు.

## పారదర్శకంగా వారసంత వేలం

**ప్రజాపక్షం / సిర్పూర్ టి:**గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం వారసంత వేలం పాటను పారదర్శకంగా నిర్వహించినట్లు కార్యదర్శి తిరుపతి తెలిపారు. సోమవారం సిర్పూర్ టి గ్రామ పంచాయతీ పరిధిలో వారపు సంత నిర్వహణ హక్కుల కోసం వేలం నిర్వహించారు. ఈ వేలంలో దామరపల్లి వెంకటేష్ అత్యధికంగా రూ.4,25,600లకు సంతను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వారసంత ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని, ఈ నిధులను గ్రామాభివృద్ధి పనులకు వినియోగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనగా సోమవారం గంగాధర తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ తెలిపారు. అనంతరం గంగాధర తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో వితంతు పెన్షన్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా అమలులో రైతులకు సరైన సహాయం అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీలు ప్రజలకు సరిగా అందడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తూం నారాయణ, సదాల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, వొడ్నాల రాజు, ఆకుల మనోహర్, ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, బత్తిని శ్రీధర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు కాంపెల్లి తిరుపతి, సర్వ వినోద్ తదితరులున్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జన్నారం :** అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాద సమయంలో భయపడకుండా ధైర్యంగా స్పందించాలని ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో భవనం నుండి సురక్షితంగా బయటకు రావడం, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగంపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమంత షిండే, శ్రీనివాస్, తిరుపతి, పోష్షన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ఉపాధ్యాయ శిక్షణ కోసం నిర్వహించే ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షపై ఈ నెల 18న బుధవారం ఉదయం 11 గంటలకు కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో పరీక్షా విధానం, సిలబస్, ప్రిపరేషన్ మెళకువలు, ఉపాధ్యాయ వృత్తిలోని అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారని, ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న వారితో పాటు, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు కూడా ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఇతర వివరాల కోసం 7013607011 నంబరును సంప్రదించాలని కోరారు.

## తిరుపతికి బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** రాయికల్ పట్టణానికి చెందిన పదాల తిరుపతి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) కరీంనగర్ లోని బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పదాల తిరుపతికి బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.రౌతు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ డా.పదాల తిరుపతి విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం లేబర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం లేబర్ ఆఫీస్ ఇంచార్జి మనోజ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం వంటి మూడు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జులైలోనే విడుదల చేసిందన్నారు. అనంతరం రెండు రోజులకే ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారన్నారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్‌సి హెల్త్ టెస్టులు చేస్తూ రూ.500 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుబారా చేశారన్నారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్‌సి సంస్థకు వందల కోట్లు కట్టబెట్టడం అన్యాయమన్నారు. రెన్యువల్ కాని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కదిరె రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న, పళ్ల తిరుపతి, మల్లారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, ఇజ్జగిరి సుధాకర్, ఇమ్మడి చక్రపాణి, నాయకులు ఎగిత రమేష్, ముడిమడుగుల మల్లేశం, లింగారెడ్డి, జంబుకం నరేష్ తదితరులున్నారు.

## హనుమాన్ మాలలో ఉన్న విద్యార్థులను అనుమతించని పాఠశాల



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి: పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్లో హనుమాన్ దీక్షలో ఉన్న ఐదుగురు విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, హనుమాన్ దీక్ష స్వాములు పాఠశాల వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.పెద్ద సంఖ్యలో చేరుకున్న హనుమాన్ స్వాములు పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే విద్యార్థులు 21 రోజుల హనుమాన్ దీక్షలో ఉన్నందున దీక్ష పూర్తయ్యే వరకు పాఠశాలకు రాకూడదని లీవ్ లెటర్ రాయించుకున్నారని, పాఠశాల నియమ నిబంధనల ప్రకారమే వారిని అడ్డుకున్నామని యాజమాన్యం తెలిపింది.ఈ ఘటనపై హనుమాన్ భక్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మెట్‌పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు. దీంతో పాఠశాల పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు స్వాములకు క్షమాపణ చెప్పినట్టు తెలిసింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని స్థానిక బిజెపి నాయకులు హిందూ సంఘాలు విద్యార్థి సంఘాలు పాఠశాల యాజమాన్యానికి హెచ్చరించినారు.

## మాజీ సర్పంచుల గోడు పట్టించుకోండి



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మాజీ సర్పంచుల జేఏసీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ చిత్ర మిశ్రాను కలిసి వినతి పత్రం సమర్పించారు. 2019 నుంచి 2024 వరకు సర్పంచులుగా పనిచేసిన కాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, మన ఊరు మన బడి వంటి పనులను సొంత నిధులతో పూర్తి చేశామని వారు తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, బ్లీచింగ్ చల్లడం, వీధి దీపాల ఏర్పాటు, ట్రాక్టర్ల డీజిల్ ఖర్చులు వంటి అత్యవసర పనుల కోసం అప్పులు తెచ్చి మరీ ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పదవీకాలం ముగిసి రెండేళ్లు గడుస్తున్నా నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధ తాళలేక సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసినప్పటికీ ప్రస్తుతం విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాత బిల్లుల చెక్కులపై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఎంబి రికార్డులు పూర్తయిన పనులకు తక్షణమే నిధులు చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 190 మంది మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## దంపుయార్డు ఏర్పాటుకై ప్రజావాణిలో వినతి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో దంపుయార్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)బి.రాజాగౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న ధర్మపురికి నిత్యం వేలాది మంది భక్తులు, యాత్రికులు వస్తూవుంటారని,దంపుయార్డు లేక చెత్తాచెదారం ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పడేయడంవల్ల పట్టణం దుర్గంధం వెదజల్లుతోందని విన్నవించారు. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు తీసుకుంటుండగా ఇక్కడ కనీసం దంపుయార్డు కూడా ఏర్పాటు చేయడంలేదని వాపోయారు. మరో వైపు సేకరించిన చెత్త రీసైక్లింగ్ ద్వారా ఇతర మున్సిపాలిటీలు ఆదాయం పెంచుకొంటుండగా ధర్మపురిలో మాత్రం నిర్వాహణ గాలికొదిలేసారని వినతిపత్రం లో వివరించారు.

**ఓటరు లిస్టు అవకతవకలపై ఫిర్యాదు :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి పట్టణంలోని పలువార్డుల్లోని ఓటర్ల పేర్లు ఇతర వార్డుల్లోకి గల్లంతయ్యాయని ఫిర్యాదు చేసినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోలేదని దీనిపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు అదనపు కలెక్టర్ రాజాగౌడ్ కు ఫిర్యాదు చేశారు.బిజెపి పార్టీ ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,ప్రధాన కార్యదర్శి తిరుమందాసు సత్యనారాయణ,సంగి మాధవ్,మండలోజు సూరజ్,పూదరి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ మంజూరు కోసం విజ్ఞప్తి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క్ బడ్జెట్‌పై 20వ తేదీ నాటి చర్చలో గల్ఫ్ కార్మికుల సమస్య ప్రధానంగా గల్ఫ్ కార్మికుల ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలని. దుబాయ్ నుండి ఫోన్ ద్వారా ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ప్రభుత్వం ప్రత్యేక గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి ఐదు కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, 15 లక్షల గల్ఫ్ కార్మికుల కోరికను నెరవేర్చాలని కోరారు.ప్రత్యేక గల్ఫ్ బడ్జెట్ లేకపోవడం వల్ల మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందకపోవడం, ప్రొసిడింగ్ పేపర్లు మాత్రమే సర్ఫరా చేయబడిన ఘటనలకు కారణమని రాజాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో బి. మహేష్, ఎన్. రవీందర్, వి. ప్రభాకర, జి. ప్రవీణ్, కె. వినీత్, ఎం. కొమురయ్య వంటి గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.రాజాగౌడ్ స్థానిక ప్రతిపక్షాలను, అన్ని పార్టీ ప్రజాప్రతినిధులను గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు పూర్తి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.

## సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కొటాల :** మండల కేంద్రంలోని శ్రీ సద్గురు సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సాయిబాబాకు అభిషేకం, ఆరాధన, ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క శంకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని, అనంతరం బాబా పల్లకి ఊరేగింపును పురవీధుల్లో వైభవంగా చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ సులువ కనకయ్య, పూజారి చంద్రశేఖర్ సిద్ధాంతి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పోనకల్ సంతల వేలం పూర్తి

**ప్రజాపక్షం/జన్నారం :** గ్రామ అభివృద్ధికి సంతల ద్వారా వచ్చే ఆదాయం ఎంతో దోహదపడుతుందని సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ తెలిపారు. సోమవారం పోనకల్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దిన సంత, వార సంత వేలం నిర్వహించారు. ఈ వేలంలో బినవేని గంగన్న దిన సంతను రూ.4,90,000లకు, వార సంతను రూ.9,24,000లకు దక్కించుకున్నారు. పారదర్శకంగా జరిగిన ఈ ప్రక్రియ ద్వారా పంచాయతీకి మంచి ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, ఎంపిఓ జలంధర్, ఉప సర్పంచ్ అప్పల జలపతి, పంచాయతీ కార్యదర్శి రాహుల్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.